మాధురి

టి. నాగకుమారి

నీలాంబరంలో మిణుకు మిణుకుమంటున్న నక్షత్రాలు గాఢాంధకారంలోని దివ్యజ్యోతుల్లా వింత కాంతిని ప్రసాదిస్తున్నాయి. సుధాకరుడు మబ్బుల చాటున కనిపించి కనిపించకుండా దోబూచులాడుతున్నాడు.

సన్నజాజి పందిరి క్రింద కూర్చుని గగనసీమలోని వింత సోయగాల్ని తిలకిస్తున్న మాధురి మనస్సులోని మధుర భావాలు ఆకాశంలోని నక్షత్రా క్షణక్షణానికి కవితా కాంతులీనుతున్నాయి. "మధూ! మధూ! ఇక్కడ ఒంటరిగా కూర్చుని ఏం చేస్తున్నావమ్మా." అన్నయ్య పిలుపుతో ఈ లోకానికివచ్చింది మాధురి.

"ప్రశాంతమైన మనస్సు ఏకాంతాన్ని కోరుతుంటే ఇక్కడికి వచ్చి కూర్చున్నానన్నయ్యా" సమాధానమిచ్చింది మాధురి లేచి నించుంటూ.

"చూడు మధూ! ఇతను నా బాల్య మిత్రుడు, ప్రియ మిత్రుడు రవీంద్ర. ప్రొఫెసర్. పల్లెటూరి వాతావరణంలోని ప్రశాంతిని చవిచూడాలనే కుతూహలంతో ఒక సంవత్సరం పాటు సెలవు పెట్టి ఇక్కడికి వచ్చాడమ్మా. అప్పట్లు రవీంద్ర చిత్రకళాకారుడు. వీనుల విందుగా పాడగలడు కూడా."

"సతీష్! చెప్పిన వివరాలు చాలుగాని, వాక్ప్రవాహాన్ని ఆపి మీ చెల్లెల్ని కాస్త పరిచయంచేస్తావా లేదా!" చిరుకోపాన్ని ప్రదర్శిస్తూ అన్నాడు రవీంద్ర.

"కాస్త ఏం ఖర్మ! పూర్తిగానే పరిచయం చేస్తాను. ఈమె నా చెల్లెలు. పేరు మాధురీలత. కవితాప్రియ. ఈ వూరికి వో గొప్ప డాక్టర్. చాలా? వివరాలు".

నమస్కార ప్రతినమస్కారాలయ్యాక కాస్సేపక్కడే కూర్చుని వెళ్తానంటూ లేచాడు రవీంద్ర.

"అప్పుడే వెళ్తానంటావేమిట్రా! భోజనం చేసి మరీ వెళ్లు. భోజనానికి అన్ని ఏర్పాట్లు చేయమనిచెప్పి వచ్చాను కూడా. తర్వాత ఇంకో విషయం. రేపే మనింట్లో ఒక గది ఖాళీ చేయిస్తాను. వచ్చి ఇక్కడే వుండు." గుక్క తిప్పుకోకుండా చెప్పేశాడు సతీష్.

మిత్రులు విడిపోయారు.

* * *

తనకని ఏర్పాటు చేసిన గదిలో కూర్చుని నలుదెసలా పరికించి చూడసాగాడు రవీంద్ర. అందమైన సోఫాసెట్ ఫర్నిచర్ అన్ని అమర్చబడి వున్నాయి. "కాఫీ తీసుకోండి" అన్న మాధురి పిలుపుతో ఈ లోకానికి వచ్చాడు రవీంద్ర.

"ఏరా రవీంద్రా! ఎలా ఉంది గది. నీకు నచ్చిందా" అంటూ అప్పుడే అక్కడికి వచ్చాడు సతీష్.

"గదికేం బ్రహ్మాండంగా ఉంది. థాంక్స్" అన్నాడు రవీంద్ర నవ్వుతూ.

"మరేమిటనుకున్నావు. మా మాధూ అమరికలోని గొప్పతనం అది" మాధురి వైపు మెచ్చుకోలుగా చూస్తూ అన్నాడు సతీష్.

"అయితే ఇదంతా మాధురిగారి ప్రతిభా విశేషమన్నమాట." అన్నాడు రవీంద్ర ప్రశంసా

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141.TEL

మీ జబ్బు కుదరలేదా?
మీ కోరిక నెరవేరలేదా?

1. దీర్ఘ కాల వ్యాధులు, ప్రేమ, ఉద్యోగము, ఐశ్వర్యము, గ్రహబాధ, పరీక్ష, వ్యాజ్యము (కోర్టు), విరోధములు, మొదలగు వాటి విషయమై సంప్రదించండి.
2. మీరు వ్రాసి పంపే మూడు ప్రశ్నలకు సరియైన జవాబులు రు. 3—00. పోస్టేజి అదనము. వి.పి.పి. వివరములకు తెలుగులో లేక ఇంగ్లీషులో వ్రాయండి.
మేనేజరు, చేతనా కార్యాలయం.
17—4—417/A2, ప్రశాంతి నిలయం, వేశాలమ్మ వీధి, తిరుపతి పోస్టు, చిత్తూరుజిల్లా (ఆం. ప్ర.)
బ్రాంచి : పనపాకం పోస్టు, చంద్రగిరి తాలూకా, చిత్తూరు జిల్లా (ఆం. ప్ర)

మాధురి

పూర్వకంగా మాధురి వైపు చూస్తూ,

"అన్నట్లు ఒక్క విషయం చెప్పటం మరిచాను సతీష్! నాకోసం భోజనం ఏర్పాటు ఏమీ చేయ వద్దు. వంటమనిషి మణి ఉన్నాడు. క్రింద ఒక షెడ్డు ఇచ్చావంటే మిగతా ఏర్పాట్లన్నీ వాడే చూసుకోగలడు." అన్నాడు రవీంద్ర నింపాదిగా.

"సరే రవీ! అదంతా నీ ఇష్టం. ఇక్కడ నీ ఇష్టం వచ్చినట్లు ఉండవచ్చు. కాదనే వారెవరు లేరు. మొహమాట పడక్కర్లేదు. సరేనా." నవ్వుతూ అన్నాడు సతీష్‌బాబు.

* * *

మధురమైన వీణానాదం వీనుల విందుగా విన వస్తోంది. చదువుతున్న పుస్తకం ప్రక్కన పెట్టి కిటికీలోంచి సాలోచనగా తోటవైపు చూశాడు రవీంద్ర. చుట్టూరా తెల్లటి గులాబులు పరిమళాలు వెదజల్లుతున్నాయి. మధ్యగా ఉన్న పాలరాతి తిన్నె మీద కూర్చుని వీణాగానంలో మైమరచి విద్యా కన్యలా మెరిసిపోతుంది మాధురి. గాన మాధుర్యాన్ని ఆపి నెమ్మదిగా కనులు తెరచిన మాధురికి ఎదురుగా ప్రశాంత వదనంతో రవీంద్ర కనిపించాడు. "అరె మీరెప్పుడు వచ్చారు." ఆశ్చర్యంగా ప్రశ్నించింది మాధురి.

"మీ మధుర మంజుల గానం వీనులను సోకిన తక్షణమే వచ్చేశాను." అన్నాడు రవీంద్ర తన్మయత్వంగా.

"నా గానం మిమ్మల్నింతగా పరవశింపజేసిందా." అడిగింది మాధురి నవ్వుతూ.

"నిజం మాధురిగారు! ఇలా మీ గానం వింటుంటే కాలం తెలియకుండా హాయిగా గడిచిపోగలదు"

"నా సంగతి సరేకాని మీరు గీసిన బొమ్మలు ఇంతవరకు ఒక్కటి కూడా చూపించలేదేం?" ప్రశ్నార్థకంగా రవీంద్ర కళ్ళల్లోకి చూస్తూ అడిగింది మాధురి.

"ప్రస్తుతం ఏమీ గీయలేదుగా. గీస్తే మీకు చూపించకుండానా?" అన్నాడు రవీంద్ర చిరునవ్వుతో.

* * *

"రవీంద్రా! ఈమె ఎవరో నీకు తెలుసా!" అప్పుడే హాల్లోకి ప్రవేశిస్తున్న రవీంద్ర నుద్దేశించి అన్నాడు సతీష్ అపర్ణను చూపిస్తూ.

పరిశీలనగా చూశాడు రవీంద్ర. వదులుగా అల్లిన జడలోనుంచి పసుపు పచ్చ కనకాంబరాలు నిండుగా నవ్వుతున్నట్లున్నాయి. పసుపు పచ్చటి ఫుల్ వాయిల్ చీర, అదే రంగు జాకెట్ ధరించి పసిమిఛ్ఛాయతో, ప్రశాంత వదనంలో సన్నని చిరునవ్వు జల్లులు కురిపిస్తున్న ఆమె వర్ణించనలవి కాని మధుర గంభీర మూర్తిలా భాసించింది రవీంద్రకు.

"నా కెక్కడో చూసినట్లు గుర్తుకు రావటం లేదు సతీష్!" సాలోచనగా అన్నాడు రవీంద్ర.

"అదేనోయ్ నీ గొప్పతనం. వూహించుకో చూద్దాం మరి." అన్నాడు సతీష్ చలోక్తిగా.

"నేనేమీ వూహాలోకాల్లో విహరించే కవిని కాదు ప్రియ మిత్రమా! నువ్వు త్వరగా చెప్తావా! నన్ను వెళ్ళమంటావా!" అన్నాడు రవీంద్ర చిరుకోపం నటిస్తూ.

"అంత విసుగైతే ఎలా రవీ! అయితే చెప్తాను. ఈమె మదీయ భార్యామణి. అపర్ణాదేవి. ప్రస్తుతం పుట్టింటినుంచి వేంచేశారు!! అన్నాడు సతీష్ గర్వంగా

"నమస్తే" అపర్ణవంక నిశితంగా చూస్తూ చేతులు జోడించాడు రవీంద్ర.

'నమస్తే' ప్రతి నమస్కారం చేసింది అపర్ణ.

"అక్కయ్యను పరిచయం చెయ్యటానికి ఇంత మురిపెమా? సతీష్" అన్నాడు రవీంద్ర నవ్వుతూ.

"మా అక్కయ్య మరి ఆదర్శ సతీమణి కదు టోయ్! అందుకే ఆ ప్రత్యేకత" అపర్ణ ముఖంలోకి కొంటెగా చూస్తూ అన్నాడు సతీష్.

* * *

"హల్లో రాధీ! బహు కాల దర్శనం" మంద హాసం చేస్తూ అంది మాధురి.

"అన్నయ్య దగ్గర్నుంచి ఈ రోజే వచ్చాను. ఎక్కడ ఉన్నా నీ పుట్టిన రోజుకి మాత్రం హాజర్ కావల్సిందేగా." అంది రాధిక నవ్వుతూ.

'నా పుట్టిన రోజు సంగతి నాకు గుర్తే లేదు. అయినా ఏమి ఇవ్వలేని ఈ స్నేహితురాలి మీద నీకెందుకింత శ్రద్ధ చెప్పు రాధీ!"

"మధూ! స్నేహం ప్రతిఫలాన్ని కాంక్షించదు. అపురూపమైన స్నేహ మాధుర్యాన్ని నాకందించావు. నే కోరవలసింది లేదు.

"అలా తోటలోకి వెళ్ళి కూర్చుందాం పద. చాలా రోజులయింది నీ వీణా గానం విని"

"ఇప్పుడు వీణ వాయించే వోపిక మాత్రం లేదు రాధి! ఏవన్నా కబుర్లు చెప్పు వింటాను."

"నందనవనం లాంటి మన తోట చూసి చాలా రోజులయింది. అక్కడే కూర్చుని కబుర్లు చెప్పుకుందాం. పద మధూ!"

ఆకు పచ్చ తివాసీలా పరిచి ఉన్న పచ్చిక మీద కూర్చుని ప్రకృతి రసాస్వాదనలో లీనమై పోయారిరువురు.

* * *

"రవీంద్రా! రేపు మాధురి పుట్టిన రోజు" అన్నాడు సతీష్ హుషారుగా.

"అలాగా! మాధురి నాతో ఈ విషయం చెప్ప లేదేం మరి"

"మధ అసలు నీతో మాట్లాడటమే ఒక గొప్పవరం. ఇంక మాధురి ఇలాంటి విషయాలన్ని పట్టించుకుంటే నాకీ బాధెందుకు రవీంద్రా."

"అయితే ఒక్క మాటడుగుతాను చెప్తావా సతీష్! మాధురి ఎప్పుడు అలా నిర్లిప్తంగా, ఏమీ పట్టనట్లే ఉంటుంది. ఎందుచేత! కారణం తెలుసుకోవచ్చా!"

"మాధురి గురించిన అన్ని విషయాలు త్వరలో చెప్తాను రవీంద్రా! వీలు చూసుకుని" అంటూ హడావుడిగా అక్కడినుంచి వెళ్ళి పోయాడు సతీష్.

* * *

"ఏమిటి సతీష్! పుట్టిన రోజు పండుగ ఉత్సాహమే ఎక్కడా కన్పించం లేదు" అన్నాడు రవీంద్ర మేడ మెట్లు దిగుతూ.

"మా మాధురికి ఆడంబరాలంటే అసలు ఇష్టం ఉండవు. ఈ పుట్టిన రోజు పండుగ చేసుకోవటం కూడా మా కోరిక కాదనలేక మాత్రమే. చాలా సామాన్యంగా జరగాలని ముందే షరతు పెట్టింది."

"కంగ్రాచ్యులేషన్స్ ! మాధురిగారూ! మీపుట్టిన రోజు సందర్భంగా ఈ చిన్న కానుక నా బహుమతి." చేతిలోని బొమ్మను అందించాడు చిరునవ్వుతో రవీంద్ర.

"థాంక్యూ" అని రవీంద్ర చిత్ర కళాఖండాన్ని అందుకుంటూ తన కృతజ్ఞత తెల్పుకుంది మాధురి.

అన్నయ్య హాస్యోక్తులతో, రాధిక రవీంద్రల తోటి సంభాషణలతో ఆనందంగా గడిచి పోయింది. మాధురి పుట్టినరోజు.

కాలప్రవాహంలో నెల రోజులిట్టే గడిచి పోయాయి. ఉదయం సేవాసదన్ కార్యకలాపాలతో, సాయంసమయాన రాధిక రవీంద్రలతో సమావేశమై ఏదో ఒక విషయంపై చర్చలు జరపటం, వీటి తోనే మాధురికి క్షణం తీరటం లేదు.

* * * *

"ఏమిటి మాధురీ! తీరిగ్గా కూర్చుని పరిశీలి స్తున్నావు"

"మీరు గీసిన అందాలు చిందే అపరంజి బొమ్మని" నిశితంగా పరిశీలిస్తూ అంది మాధురి.

"అయితే మేము విమర్శలకు గురి కాబోతున్నా మన్న మాట." అన్నాడు రవీంద్ర భయం నటిస్తూ.

"బాగా కనిపెట్టేశారు. ప్రస్తుతం ఆ పనే చెయ్యబోతున్నాం."

"అయితే ఇంకఆలస్యం దేనికి? ప్రారంభించండి."

"చూడండి రవీంద్రా! నా విమర్శలకు మీరు బాధ పడనంటే మాత్రమే వివరిస్తాను."

"కళను నిశితంగా పరిశీలించి వాటిలోని లోపా లను కూలంకషంగా, సుహృద్భావంతో వివరిస్తానంటే హర్షించని వారెవరు మాధురి ? ముఖ్యంగా నేను మీ విమర్శనలు మాత్రమే కోరుకుంటున్నాను" అన్నాడతను నిశ్చలంగా. . .

"మీరు చిత్రాల్ని గీయటంలో కేవలం అందాల్ని మాత్రమే సృజిస్తారు. కాని ఆ అందంలో కరుణ భావం ఏ మాత్రము ఉట్టి పడటం లేదు. కళ, కళ కోసమే కాదు రవీంద్రా! సర్వజన శ్రేయస్సుకోసం. నా అభిప్రాయం ప్రకారం కళకు అందచందాలతో పాటు జీవన తత్వానికి కూడా ఎక్కువ ప్రాముఖ్య మివ్వాలి రవీంద్రా! నీ చిత్రాలు మారాలి. అందం కంటే ముందు కరుణభావం ఉట్టి పడాలి. అభాగ్య జీవుల ఆర్తిని లోకమంతా కళ్ళు విప్పుకుచూసేలా నువ్వు చిత్రించాలి. అదెంత స్వల్పమైనా సరే మనిషి మనస్సును తాకాలి. లోలోతుల నిగూఢతను సృజించి మనిషిని ఆలోచింపకలిగేలా చేయాలి. డబ్బు, అందము ఇచ్చేవి. క్షణికమైన ఆకర్షణ మాత్రమే. మనస్సు మానవత ఇచ్చేవి అనంతమైన, అఖండమైన సంతృప్తి. అన్ని సుగుణాలు కలసిన మనుష్యులుంటే అవని అంతా ఆనంద మందిరంగా మారి పోదూ !అన్ని పువ్వులు పరిమళాలతో వికసించాలనీ, అటువంటి పరిమళ భరితమైన నందనవనిగా ఈ అవని తిల కించాలని ఉంది రవీంద్రా! కనీసం ఒక్క గ్రామ మైనా నేననుకున్న "శాంతివనం" కావాలి రవీంద్రా! అందుకే నా ఈ కృషి అంతా, మన సేవల ద్వారా మన కళల ద్వారా కొందరైనా వెలుగులోకి రాగలి గితే మన శ్రమ ఫలించినట్లే" —ప్రశాంతమైన సరోవరం ఒక్కసారిగా విజృంభించినట్లుగాఉన్నాయి మాధురి సంభాషణా తరంగాలు ! !

"మాధురీ! ఇంతకూలంకషంగా, నిశితంగా పక్కాటి భావాలను వివరించగల నీవు ఎందుకంత మౌనంగా, నిర్లిప్తంగా ఏమి పట్టనట్లే ఉంటావు."

"దానికి కారణాలు రెండున్నాయి రవీంద్రా! ఒకటి మాట్లాడే అవకాశం, అవసరం ఎప్పుడు రాలేదు కనుక. రెండు అనవసరంగా మాట్లాడటం ఇష్టం ఉండదు కనుక.

మొత్తానికి 'స్నేహ మాధురి' అని పించావు.

'అంటే' అర్థం కానట్లు ప్రశ్నించింది మాధురి.

"మనస్సు అనే పందిరికి మధుర భావాల లతలు అల్లుకుంటేవాటికి పూలుపూసి స్నేహమాధుర్యపు పరి మళాలు అంతటా వెదజల్లుతున్నాయట. అందుకే తమరు "స్నేహ మాధురి" అయ్యారు.

"కవిత్వం చాలా బావుంది. చిత్రకళకు తోడు కవిత్వం కూడా ప్రారంభిస్తే ఇంక మీ ప్రతిభ ప్రకాశ వంతంగా శోభిస్తుంది." అన్న ఆమె మాటల కతను "పొగడకు" అంటూ వారించి, చిరునవ్వుతో త్రుంచేశాడు.

* * *

మరోనాడు

"రవీంద్రా ! నీతో కొన్ని ముఖ్యమైన విష యాలు మాట్లాడాలి. అలా పొలంవైపు వెళ్దాం వస్తావా '! సన్నని స్వరంతో మంద్రంగా అన్నాడు సతీష్.

'పద' చదువుతున్న పుస్తకాన్ని టేబిల్ పై పెట్టి సతీష్‌ని అనుసరించాడు రవీంద్ర.

"రవీంద్రా ! మాధురి గురించి నీ అభిప్రాయ మేమిటి?"

"ఏ విషయంలో"

"పెళ్ళి విషయంలో ? !"

"ఆ విషయం ఆమె అభిప్రాయాన్ని అనుస రించి ఉంటుంది. ఆ విషయంలో నా సలహాఎందుకు కోరుతున్నావో నా కర్థం కావడం లేదు" సందేహా స్పదంగా అన్నాడు రవీంద్ర. సతీష్ కళ్ళల్లోని భావాల్ని గమనిస్తూ.

"మాధురియే నీ జీవన సహచరిగా లభిస్తే నీ అభిప్రాయ మేమిటి ?" సూటిగా ప్రశ్నించాడు సతీష్.

"సతీష్ ! పెళ్ళి విషయం గురించి నాకు కొన్ని అభిప్రాయాలుండేవి. పెళ్ళి చేసుకోమనే అమ్మా నాన్నలపోరుపడలేక విశ్రాంతి, ప్రశాంతి అంటూ ఇక్కడికి వచ్చేశాను. ఇక్కడ మాధురి సహచర్యం లభించాక నా అభిప్రాయాలు ఒక రూపం దిద్దు కొన్నాయి. మాధురియే నా సహచరి అయితేఅంత కంటే సంతోషించదగ్గ విషయం మరొకటి ఉండదు"అన్నాడు రవీంద్ర ఆనందంగా.

"రవీంద్రా! నీవంటి విద్యావంతుడు, సంస్కార వంతుడు బావమరిదిగా లభించటమే నా అదృష్టం అనుకుంటున్నాను. కాని, మన అదృష్ట ఫలితం అంతా మాధురి నిర్ణయం పై ఆధారపడిఉంది. రవీంద్రా !. . . . .మాధురి మనస్సు ఎంత సున్ని తమో అంత కఠినమూ కూడా. మాధురి జన్మిం చటమే ప్రేమైకమూర్తిగా జన్మించిందేమో. వూహ తెలిసినప్పట్నించి ప్రేమ అనే విషయానికి ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇచ్చేది. మాధురికి వయస్సు వచ్చినకొలది ప్రేమ విషయం గురించిన జిజ్ఞాస ఎక్కువ కావటం మొదలు పెట్టింది. మా మేనమామ కొడుకు సుదీప్‌బాబుకి మాధురికి వివాహం చేయా లని మాధురి పుట్టినప్పట్నించి అనుకునేవారు.

ఈ విషయంలో మామయ్యది, నాన్నాగారిది ఎప్పటికి ఏకాభిప్రాయమే. మాధురి ప్రీయూనివర్సి టీలో ఫస్టుక్లాసు తెచ్చుకుంది. ఓరోజు నాన్నాగారు మాధురిని పెళ్లి విషయమై కదిపారు.



"మాధురీ! సుదీష్ బావపై నీ అభిప్రాయం ఏమిటమ్మా."

"బావను గురించి ఒక అభిప్రాయమంటూ నాకేమీ లేదునాన్నా!"

"పోనీలే! దీనికి సమాధానం చెప్పు బావను పెళ్లి చేసుకోవటం నీ కిష్టమేనా!" సూటిగా ప్రశ్నించారు నాన్నగారు.

"నాకిప్పుడే వివాహం చేసుకోవాలని లేదు నాన్నా! ఈ విషయంలోనన్నాట్టే బలవంతం చేయకండి. నేను మెడిసన్ చదువు కుంటాను" అని అక్కడి నుంచి వెళ్లిపోయింది మాధురి

తర్వాత నాన్నగారు మాధురి వివాహ విషయమై ప్రస్తావించలేదు. తను కోరినట్లే మెడిసన్‌లో చేర్పించారు. రాధిక మాధురి క్లాస్‌మేట్ రానురాను ఇద్దరి స్నేహం బలపడి ప్రాణ స్నేహితులయారిరువురు. మాధురి ఈ సమయంలోనే కథలు వ్రాయటం మొదలు పెట్టింది. మాధురి భావాలన్నా కథలన్నా రాధికకు ప్రాణం ప్రతి వేసవిలోను సుదీష్ బాబు మా ఇంటికి వచ్చేవాడు. ఎప్పుడు గొప్పగా ఇంగ్లీషు మాట్లాడే సుదీష్‌ని, "తెలుగురాని మొద్దబ్బాయి! ఇక్కడెవరికీ ఇంగ్లీషురాదు తెలుగుమాట్లాడటం నేర్చుకోండి." అంటూ మృదువుగా పరిహాసం చేసేది.

ఖరీదైన సిగరెట్ నాజూగ్గా పెదవుల మధ్య ఇరికించుకుని, కళ్లకుగాగుల్స్ అందంగా తగిలించుకుని ఠీవిగా తిరిగే సుదీష్‌ని చూస్తే ఒక్కోసారి మాధురికి నవ్వు వచ్చినా, రానురాను సుదీష్ వేషభాషలు మాధురికి చిరాకు కలిగించేవి. మెడిసన్ చదవటం పూర్తయ్యాక నాన్నగారు మళ్లీ మాధురితో పెళ్లి విషయమై కదిపారు.

"నాన్నా! నాకు సుదీష్ బావను వివాహం చేసుకోవాలని లేదు" అని మాధురి స్పష్టంగా చెప్పింది.

"పోనీ! మరేదైనా సంబంధం చూస్తానమ్మా. పెళ్లికి నువ్వు ఇష్టపడితే నాకంతేచాలు"

"నాన్నా! నా కిప్పుడే వివాహం చేసుకోవాలని లేదు. దయచేసి నా పెళ్లి సంగతి మీరు పూర్తిగా మర్చిపొండి."

"కారణం తెలుసుకోవచ్చా మాధురీ!"

"నా దృష్టిలో వైవాహిక జీవితం చాలా పవిత్రమైనది. జీవితం వైవాహిక దశలోనే వో క్రొత్త మలుపు తిరుగుతుంది. కాని, ఆమలుపులో పూలబాట సృష్టించుకోవాలంటే నన్ను నన్నుగా ప్రేమించే వ్యక్తి కావాలి నాన్నా! అటువంటి వ్యక్తి కోసం జీవితమంతా నిరీక్షిస్తూ ఉంటాను. ఆ నిరీక్షణలోనే ఆనందంగా జీవిస్తాను.

"తర్వాత మాధురి సేవాసదన్ ప్రారంభించింది. చింది. ఈ పల్లెలోనే ప్రాక్టీసు పెట్టింది. నాన్నగారు పట్టుపట్టడంవల్ల, నాన్నగారి మాట కాదనలేక నేను అపర్ణను వివాహం చేసుకున్నాను మాధురి ఒక నిర్ణయం తీసుకుందంటే అది ఏ సమయంలోను మారదు. నాన్నగారు చివరి క్షణాల వరకు మాధురి వివాహం చూడాలని తహతహ లాడారు. కాని, మాధురి తన నిర్ణయం మార్చుకోలేదు. నాన్నగారు పోయాక మాధురి మరీ నిర్లిప్తంగా తయారయింది. 'శాంతినివాస్' అనే పేరుతో మరొకసేవా సదన్ ప్రారంభించింది మాధురి. దాని నిర్వహణ బాధ్యత పూర్తిగా అపర్ణ తీసుకుంది. రాధిక కూడా మాధురి ప్రోత్సాహంతో ఇక్కడే ప్రాక్టీసు ప్రారంభించింది. అప్పుడప్పుడు హైదరాబాద్ వెళ్లి వస్తూండేది రాధిక వాళ్లన్నయ్య దగ్గరికి.

వో రోజు ఆఫీస్ రూమ్‌లో తనడైరీ మర్చిపోయి వెళ్లింది మాధురి. అప్పుడే అక్కడికి వచ్చిన అపర్ణ తీసిఉంచిన ఆ డైరీ చూడటం తటస్థించింది. అప్రయత్నంగా చేతులు పేజీలు త్రిప్పాయి. వో పేజీ అపర్ణ దృష్టిని మరింత ఆకర్షించింది

వివాహబంధం మధురానుబంధం ఒకరికొకరుగా జీవించే దంపతులిరువురు చివరి-క్షణం వరకుమధురమైన స్నేహితులు. తొలినాడు కలిగిన ఆ మధురాను భూతిని చివరి వరకు నిలుపుకునేదంపతులెంత మంది. ఈ నాటి వైవాహిక వ్యవస్థ మాధుర్యాన్ని కోల్పోతూంది. వివాహమైన మరునాటి నుండే ఒకరిపైన ఒకరికి అసహ్యం. చిరాకు. ఇలా దాంపత్య జీవనం తప్పదన్నట్లుగా గడపటం ఎంత ఘోరం.

దంపతులు ఒకరికోసం ఒకరు అన్నట్లుగా జీవించటంలో ఎంతటి తియ్యదనం ఉంది ప్రేమమయులైన వారిరువురి "అనుబంధం" ఎంతటి అపురూపం! అటువంటి మధురమైన అనుబంధంలోని మాధుర్యం ఈ నాటి దంపతుల మధ్య ఎక్కడా కన్పించదు ఒకరి నుండి ఒకరు ఆశించవలసింది ప్రేమ. కాని, నేటి భర్తలు ఆశిస్తున్నది భార్యదగ్గర నుంచి కట్నాలు, కానుకలు. రాను రాను వైవాహిక వ్యవస్థ ఒక వ్యాపారంగా మారిపోతుంది. వివాహం అయిన నాల్గు రోజులకే దంపతుల మధ్య అనుబంధం విడాకులకు దారి తీస్తుంది. స్వార్థరహితులైన, అనురాగమయులైన, ప్రేమ ప్రపూరితులైనదంపతులు ఈ జగతిలో ఉద్భవించేదెప్పుడో!

ఇలా మాధురి భావలతలు మధురంగా తన డైరీనిండా అల్లింది. అపర్ణ ఇప్పటికిమధురమైన ఆ భావాలు మరువలేదు రాధిక కూడా మాధురి మూలంగా వివాహం చేసుకోలేదు. నీ వివాహం అయ్యాకే నా వివాహం గురించి ఆలోచించేది అనేది రాధిక. అయినా మాధురి తన నిర్ణయం మాత్రం మార్చుకోలేదు కాలప్రవాహంలో ఇలా సాగుతున్న మా జీవితాలలోకే అనుకోకుండా నీవు ప్రవేశించావు. మాధురి నిర్ణయం ఇప్పటికైనా మార్చుకుంటే నా కదే సంతోషం రవీంద్రా! మాధురి జీవన లత చిగురించే తరుణం రావాలని నా మనస్సు ఉవ్విళ్లూరుతుంది" అన్నాడు సతీష్ చెమర్చిన కళ్లను తడుచుకుంటూ

* * *

"అన్నయ్యా! అన్నయ్యా! నీకో శుభవార్త చెప్పనా!"

"ఏమిటమ్మా! అంత శుభకరమైన వార్త!" ఆసక్తిగా అన్నాడు సతీష్.

"నేను ఆర్మీ డాక్టరుగా వెళుతున్నానన్నయ్యా! మొన్న ఈ మధ్యనే అప్లికేషన్ పంపించాను. ఈ రోజే ఆర్డర్స్ వచ్చాయి. రెండు, మూడు రోజుల్లో వెళ్ళి పోవాలి" అంది మాధురి సంతోషంగా.

"ఆపు మధూ! ఇంక నేను వినలేను. మమ్మల్నిలా దుఃఖపెట్టటమే నీధ్యేయమయితే అలాగే వెళ్ళు మధూ! వెళ్ళు!" అన్నాడు ఆవేశంగా దుఃఖ పూరిత స్వరంతో

"అన్నయ్యా! మిమ్మల్ని విడిచి వెళ్ళటం నాకు మాత్రం బాధకాదా! దేశం అత్యవసర పరిస్థితుల్లో వుంటే ఆ మాత్రం సహాయ పడటం డాక్టరుగా నా విధికదా అన్నయ్యా! మమతలతో కట్టుబడితే మనమేపనిచెయ్యలేం. ఎంతో మంది జవానులు తమ భార్య బిడ్డలను వదలి ఎందుకు వస్తున్నారు! ప్రాణాలను సైతం దేశంకోసం ఎందుకర్పిస్తున్నారు! వాళ్ళకు మాత్రం మమతలు, మమకారాలు ఉండవా! మానవతా దృష్ట్యా నువ్వే ఆలోచించుకో అన్నయ్యా! ఇంతకంటే నేను చెప్పగలిగేదేమీ లేదు" అంది మాధురి సజల నేత్రాలతో.

"మధూ! ఈ త్యాగానికి అర్థం."

"ఇది త్యాగమని నేను భావించటం లేదన్నయ్యా! ఈ చెల్లెలిపై ప్రేమ నీ కలా అన్పిస్తుంది"

"మధూ! విరిసిన వెన్నెల్లో నీ పాలమనసు వికసించాలని, నీ జీవనలత పచ్చగా కళకళ్ళాడుతుంటే నేను చూడాలని కోరుకోవటం తప్పా మధూ!" కన్నీటిధారలు జాలువారుతుంటే ఆవేదనగా అన్నాడు సతీష్.

అరవకు!

—ఎస్. ఆర్. వెంకటేశం

అరవకు! పిచ్చిగా నోరు
తెరవకు!!
విన్ను గమనిస్తూనే ఉన్నా
నిగా వేస్తూనే ఉన్నా
నీ నోటికి మూతలేదు
నువు చేసిన చేతలేదు
చీకటంటావు
చేతులు ముడుచుకుంటావు
ఆకలంటావు
ఆసనం వేసుకుంటావు
మోసం అంటావు
ముద్దుగా చూస్తూంటావు
నీ అరుపు ఎడారి కేక
నీ ఆశయం సంగీతం రాని బాకా
వడిగా లే
ఒళ్ళు విప్పు
కళ్ళు విప్పు
నడిచినం రవిలా
నడుం బిగించు
కాలం లా చలించు
జ్వాల వై జ్వలించు
చేతనతో నీ పొత్తు
సృజన నీ సొత్తు

"నా జీవితానికి ఇప్పుడు వచ్చిన లోటు మాత్రం ఏమిటన్నయ్యా !" అంది మాధురి లాలన ఉట్టిపడుతున్న స్వరంతో

"మధూ! జీవితం ఆనందమయం ఆశానిలయం వివాహంతోకాని మనిషికి పరిపూర్ణత్వం రాదమ్మా ఈ నిర్ణయం మార్చుకుని ఇకనైనా వివాహం చేసుకుని మమ్మల్ని సంతోషపెట్టమ్మా"

"మానవ జీవితంలోనే పరిపూర్ణత లేదన్నయ్యా ఇంక వైవాహిక జీవితంతో పరిపూర్ణత ఎక్కడి నుంచి ఏర్పడుతుంది ఆశలతోనే మానవుడు ఎదుగుతాడు తన పిల్లలకి మంచి భవిష్యత్తు కావాలని కోరుకుంటాడు పెళ్ళిళ్ళుచేసి వాళ్ళు హాయిగా కళకళలాడుతుంటే చూస్తూ, వాళ్ళ పిల్లలను తాతయ్యగా తాను ఎత్తుకుని మురిసిపోవాలని, ఇంకా ఎన్నెన్నో, మరెన్నో కలలుకంటాడు కాని తాను కన్నకలలకి వాస్తవ జీవితానికి సమన్వయం కుదరక ఎంతో అసంతృప్తితో అసంపూర్ణంగానే జీవితాన్ని ముగిస్తాడు అందరికి ఏదో చెయ్యాలనే తహతహ ఎన్నో ఆశయాలు భవిష్యత్తు మీద ఎన్నో ఆశలు జీవితం పెరిగిన కొలది ఆశలుకొండల్లా పెరుగుతూనే ఉంటాయి ఇంక మనిషి జీవితం పరిపూర్ణత్వం చెందేదెప్పుడన్నయ్యా !"

"నీతో నేను వాదించలేను మధూ ! అయితే ఇక నీ నిర్ణయం మార్చుకోనక్లేనా !"

"నాకు నేను నిర్ణయించేసుకున్న జీవితంలోనే తృప్తి ఉందన్నయ్యా ! ఆనందంతో చివరి క్షణం వరకు తృప్తిగా జీవించటమే ఒక గొప్పవరం ఈ జీవితాన్ని ఎంతగా ప్రేమిస్తున్నానో మృత్యువుని కూడా అంతగా ఆరాధిస్తున్నా నన్నయ్యా" అంది మాధురి నవ్వుతూ.

* * *

ఆరోజే మాధురి ప్రయాణం అందరి మనస్సులు బరువుతో నిండి ఉన్నాయి

"రవీంద్రా ! మీ స్నేహితురాలిగా నాదొకకోరిక రాధిక మీకు తగిన ఇల్లాలుగా రాణించకలదనే నేను భావిస్తున్నాను మీరిరువురు వివాహం చేసుకుని ఈ గ్రామాన్ని ఇంకా ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని నా కోరిక మన్నిస్తారు కదూ !" రాధిక వైపు చూస్తూ అంది మాధురి వేడికోలుగా

ఏమి సమాధానం చెప్పలేక చూస్తూ నిలుచుండి పోయారిరువురు

కదులుతున్న ట్రెయిన్‌లోనుంచి చెయ్యి వూపింది మాధురి, కన్నీటి తెరల మధ్యనుంచి మసక మసకగా చూస్తూ

మధూ ! నీ స్నేహ మాధుర్యం తనివితీరా ఆస్వాదించాలని పరుగులెత్తింది నా మనస్సు కాని నా కందని దూర తీరాలకు ఎగిరి పోయావు నువ్వు మరో జన్మకైనా నీ చల్లని స్నేహ మాధుర్యం లభించాలని దైవాన్ని మనసారా కోరకుంటాను మధూ ! దైవం ఈ ప్రేమ తపస్వికోరిక కాదనలేడు అప్పటి వరకు నీ కోసం వేచి ఉంటాను మధూ! వేచి వుంటాను!" శూన్యంలోకి చూస్తూ లను రవీంద్ర

●

ఫాలాక్షుని డైరీ

రైల్వే ఉద్యోగుల్లో దొంగ రవాణా

రామనాధపురం—మధుర ప్యాసింజరుబండి రామనాధపురంలో ఆగివుండగా కస్టమ్స్ అధికారులు ఆ రైలుబండి ఇంజను సోదాచేస్తే (23వ తేదీ) నీళ్ల టాంకు క్రింద పన్నెండువేల విలువ చేసే యాలకులు తదితర సుగంధ ద్రవ్యాలు దొరికాయట ఈవిధంగా రైల్వే ఉద్యోగులు దొంగరవాణా చేయడం క్షమింపరాని నేరమని కస్టమ్స్ అధికారులన్నారట కష్టమే కదా!

స్తంభం తగిలి మరణం

మద్రాసులో చార్టర్డ్ ఎకవుంటెన్సీ చదుకుంటున్న విశాఖపట్నవాసి 23 ఏళ్ళ గణపతిరావు అనే అతను ఎలక్ట్రిక్ ట్రైనులో ప్రయాణం చేస్తూ బయటి స్తంభం తగిలి చనిపోయాడట

ప్రోత్సాహంలేని ముద్దులు

ఇటలీలో వో జంట కనుక పబ్లికున ముద్దుపెట్టుకుంటే ఆ యిద్దరిలో స్త్రీగనుక కేవలం ముద్దుపెట్టించుకుని తానేమీ ప్రోత్సాహ మివ్వనట్లయితే తప్పంతా పురుషుడిదేనట స్త్రీ నిరపరాధిట ఈ విషయం వో కేసు సందర్భంలో రోమ్‌లో జడ్జీగారన్నారట రోములోని ఇటాలియన్ పియాజాలో పబ్లికున బ్రెడ్‌ఫీల్డ్ అనే యువకుడు అలెగ్జాండ్రాషరీప్స్ అనే ఆమెను ఏకధాటిగా ముద్దుపెట్టుకుంటుండగా భరించలేని వో చూపరి పోలీసులకు ఫోనుచేసి పిలిపించాడట పోలీసులొచ్చి యువకుని భుజంతట్టేసరికి అతను తుప్పున పోలీసుముఖం మీద వుమ్మాడట కోపంతో ఈ సందర్భంగా జడ్జిగారు తీర్పిస్తూ ఆ రకంముద్దులను "బూతు"గా వర్ణించడం కన్నా "అసభ్యం" గా వర్ణించడమే రైటన్నారట ఆ స్త్రీని విడుదల చేయిస్తూ బ్రెడ్ ఫీల్డుకు మాత్రం శిక్ష వేశారట

ఆదాయంపన్ను కట్టని వైస్ పెసిడెంటు

తన ఆదాయం 1970 లో 24 మిలియను డాలర్లన్నా (18 లక్షల రూపాయలు) తానాఏడు చిల్లిగవ్వైనా ఆదాయం పన్ను కట్టలేదని యునైటెడ్‌స్టేట్స్ వైస్‌ప్రెసిడెంట్ డెజిగ్నేట్ మిస్టర్ నెల్సన్‌రాక్‌ఫెల్లర్ అన్నారట ఈయన అమెరికాలోని చాలా చాలా ధనికులలో ఒకరట అంత ధనికుడవడానికి కారణంబెద్దో!

విదేశీ భార్యల గౌరవం

తాను 1976 ఎన్నికలలో ప్రెసిడెంటు పోటీలకు నిలబడేదిలేదని, యిది తాను ఏనాడో చేసుకున్న నిర్ణయమని, తాను తన భార్యలో చర్చించి ఎన్నికలకు నిలబడకూడదని నిర్ణయించుకున్నానని సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడి (యునైటెడ్ స్టేట్స్)అన్నారట — విదేశీయులు తమ భార్యలకు ఎంతెంత గౌరవం యిస్తారో చూడుడు

మంత్రుల ప్రమాణ స్వీకారంలో ...

ఆంధ్రలో కొత్తమంత్రుల ప్రమాణస్వీకారం జరుగుతున్న సమయంలో (హైదరాబాద్) ఆహూతుల సీట్లలో కూర్చునివున్న ఒకామెకు నొప్పులు ప్రారంభమయ్యాయిట గమ్మున ఆసుపత్రికి తీసుకువెళ్ళేసరికది ఎబార్షనయ్యిందట

ఎందరికో లొంగక తుపాకితో చచ్చిన పాము

నార్త్ బొంబాయికి చెందిన దూహిప్‌లో ఒకావిడ తన యింట్లోని డైనింగు టేబులు (అన్నాలు తినేబల్ల) క్రింద చుట్టుకు పడుకున్న ఎనిమిది అడుగుల త్రాచుపామును చూసి కేకెట్టి పోలీసులను పిల్చుకొచ్చిందట వారూ, అగ్నిమాపకదళం వారు శాయశక్తులా దాన్ని చంపడానికి ప్రయత్నం చేసి, కుదరక్కూర్చునేసరికి పోలీసు ఆఫీసరుగారు డుమీల్ డుమీల్ అని కాల్చి చంపేశాడట ఇది 25 న జరిగినది

హద్దు మీరిన కోపాగ్ని

మధ్యప్రదేశ్ యం ఎల్ ఏ మిస్టర్ ఉమేద్ సింగ్ రాధియా అనే ఆయన కార్గియా అనే వూరుకు వెళ్ళి, విశ్రాంతి మందిరంలో (29 న) వుండగా

"స్మగ్లర్లనీ, గుప్తధనాన్నీ ఇలా పట్టేస్తుకుంటూంటే ... రేపు ఎలక్షన్లలో వోట్లు కొనడానికి పెట్టుబడి ఎవరు పెడతారూ ? ..."

"పిచ్చి రాముడూ ! ఇలాంటి పనులు చేస్తే . ఓట్లు కొనవలసిన పనే ఉండదు ! . అవే వస్తాయి !"